క్లుప్తంగా

22న లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

దామెర : మండలంలోని ఊరుగొండ శ్రీ లక్ష్మీన ర్సింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఈనెల 22వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు తూపురాణి శ్రీనివాసచార్యు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవంలో భాగంగా ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, విశేష పుష్పా ర్చన నిర్వహించనున్నట్లు తెలిపారు. అనం తనం కల్యాణ మహోత్సవాన్ని ఉంటుందని వెల్లడించారు. అనంతరం అన్నదానం చేప ట్టనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొనాలని కోరారు.

బాధితులకు పరామర్శ



ఐనవోలు : మండల కేంద్రానికి చెందిన సోల్తి మల్లమ్మ అనారోగ్యంతో గురువారం మృతిచెం దింది. విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మల్లమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట జన్ను కుమారస్వామి, బొల్లపెల్లి పరమేశ్, బొల్లెపల్లి డబ్బా శ్రీనివాస్ ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

వేలేరు : మండల కేంద్రానికి చెందిన ఎండీ.సా జిద ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుప త్రిలో చికిత్స పొందుతోంది. నిరుపేద కుటుం బానికి చెందిన ఆమెను ఆర్థికంగా ఆదు కోవాలని కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ ద్వారా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి పరిస్థితిని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబం ధిత అధికారులతో మాట్లాడి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ. 4లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయిం చారు. ఈమేరకు హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భాధిత కుటుంబీకు లకు ఎల్‌ఓసీ అందించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నడికూడ : మండలంలోని కంఠాత్మకూర్, ధర్మారం, రామకృష్ణపూర్, గ్రామాల్లో 11 కేవీ విద్యుత్‌లైన్ల మరమ్మతు, చెట్ల కొమ్మల తొలగిం పు పనుల కారణంగా శుక్రవారం మధ్యాహ్నం 3గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సర ఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ విశ్వప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఐనవోలులో..

ఐనవోలు : మండలకేంద్రంతోపాటు కొండప ర్తి, గర్మిళ్లపల్లి సబ్‌స్టేషన్ ఉడుతగూడెం, వన మాల కనపర్తి, ఫీడర్ల పరిధిలో చెట్టుకొమ్మల తొలగింపు, లైన్ మరమ్మతుల కారణంగా శుక్ర వారం విద్యుత్ సరఫరాను నిలిపివేయను న్నట్లు విద్యుత్ శాఖ ఇన్‌చార్జ్ ఏఈ శివకుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నాగపురం గృహ అవసరాలు, వ్యవసాయ బావులకు, కొండపర్తి, గర్మిళ్లపల్లి గ్రామ వ్యవసాయ బావు లకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. రైతులు, గ్రామస్తులు, వినియోగ దారులు సహకరించాలని విద్యుత్ ఏఈ కోరారు.

పరకాలలో..

పరకాల : విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా పట్టణంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని రాజీపేట, సీతారాంపూర్‌లో శుక్రవారం విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని పరకాల ఏఈ జి.సత్యనారాయణ గురువారం ప్రకటన లో తెలిపారు. 11 కేవీ కామారెడ్డిపల్లి ఫీడర్ విద్యుత్ లైన్ మరమ్మతుతోపాటు చెట్లకొమ్మల తొలగింపు కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగ దారులు సహకరించాలని కోరారు.

దుండగులను శిక్షించాలి

పరకాల : ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా వెం కటగిరి పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళిత ద్రోహులకు అంబే డ్కర్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శిక్ష తప్పదని హెచ్చరించారు. అదే విధంగా దేశ వ్యాప్తంగాఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని, లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆం దోళన చేపడుతామని హెచ్చరించారు.

బ్యాగు అప్పగింత

ఖిలా వరంగల్: బెల్లంపల్లికి చెందిన దుర్గం రాధ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఖిలా వరంగల్ కోటను గురువారం సందర్శించారు. సాయంత్రం తిరుగు పయనంలో తన హ్యాండ్ బ్యాగ్ మరిచి వెళ్లిపోయింది. అనంతరం తన బ్యాగ్ కనిపించపోవడంతో మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ మల్లయ్య ఆదేశాలతో ఎస్సై గోవర్ధన్, హెడ్ కానిస్టేబుల్ సాంబయ్య ఏకశిల పార్కులో తనిఖీ చేసి ఆ బ్యాగును గుర్తించారు. హ్యాండ్ బ్యాగుతో పాటు రూ.6వేల నగదు, బయోమె ట్రిక్ మిషన్, విలువైన పత్రాలను ఇన్‌స్పెక్టర్ మల్లయ్య బాధితురాలికి అప్పగించారు.

ప్రతిపాదనలకే హైలెవల్ బ్రిడ్జి..

- కటాక్షపూర్‌లో వాహనదారులకు తిప్పలు
- సమీపిస్తున్న వర్షాకాలం
- ప్రజాప్రతినిధులు స్పందించాలని ప్రజల వేడుకోలు



మండలంలోని కటాక్షపూర్ లోలెవల్ వంతెన

ఆత్మకూరు : జాతీయ రహదారి 163పై ఉన్న కటాక్ష పూర్ చెరువు మత్తడిపై నిర్మించాల్సిన హైలెవల్ వం తెన ప్రతిపాదనలకే పరిమితమైంది. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నప్పటికీ వంతెన నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. వర్షాకాలం సమీపిస్తుండడంతో వాహనదారులు, స్థానికులు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని కటాక్షపూర్ చెరువు మత్తడి జాతీయరహదారిపై నుంచి ప్రవహిస్తుంది. వర్షాకాలంలో తేలికపాటి వర్షాలకే చెరువు నిండి మత్తడి పడుతుంది. జోరుగా మత్తడి పడుతున్న సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎన్నో ఏళ్లుగా రాజకీయ నాయకులు రొటీన్ డైలాగులు చెబుతున్నప్పటికీ వంతెన నిర్మాణం మాత్రం అం దని ద్రాక్షగానే మిగిలింది. హైదరాబాద్–భూపాల పట్నం జాతీయరహదారి అయినందున ఈమార్గం లో నిత్యం దూరప్రాంతాల నుంచి వందలాది వాహ నాలు రవాణా చేస్తుంటాయి. ప్రయాణికులే కాకుం డా సరుకులు తరలించే ట్రాన్స్‌పోర్టు వాహనాలు కూడా ఇదే మార్గంలో రవాణా చేస్తుంటాయి. కటాక్ష పూర్ మత్తడి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవడం అధికారులకు టాస్క్‌గా మారుతోంది. ప్రతి వర్షా కాలంలో ఇదే పరిస్థితి ఉంటున్నప్పటికీ జిల్లా ఉన్న తాధికారులు, మంత్రులకు కనిపించడం లేదా? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది ఇదే మార్గంలో ప్రయాణించిని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. మత్తడిని పర్యవేక్షించి బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదలను పంపించాలని, బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఏడాది గడిచినా బ్రిడ్జి నిర్మా ణానికి మోక్షం లభించలేదని స్థానికులు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు, వాహన దారులు కోరుతున్నారు.



మత్తడి ఉధృతికి నిలిచిన లారీలు (ఫైల్)

హైలెవల్ వంతెన నిర్మించాలి



కటాక్షపూర్ మత్తడిపై హైలెవల్ వంతెన నిర్మించాలి. వర్షా కాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి. వర్షాకాలం వచ్చిందంటే రవాణా కష్టాలు తప్పడం లేదు. ప్రతి ఏడాలి కటాక్షపూర్ మత్తడితో ఇదే సమస్య నెలకొం టుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు చూసిచూడనట్లు ఉంటున్నారు.

–బయ్య పైడి, గ్రామస్తుడు

వర్షాకాలంలో ఇబ్బంది



వర్షాకాలం సమీపిస్తున్నప్పటికీ బ్రిడ్జి నిర్మాణ పనులు ఇం కా ప్రారంభించలేదు. నిధులు మంజూరు అయ్యాయని, వంతెన నిర్మిస్తామని చెప్పారు. కానీ ఇప్పటి వరకు నిర్మాణ పనులు మొదలు పెట్టలేదు. 20రోజుల్లో వర్షాకాలం రానుం ది. ఇప్పటికైనా కటాక్షపూర్ నుంచి వెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలి.

–పొగాకుల సంతోష్‌గౌడ్

ధాన్యానికి వెంటనే బోనస్ చెల్లించాలి

హసన్‌పర్తి: అధికారంలోకి వస్తే ధాన్యానికి బోనస్ ఇస్తామని పేర్కొన్న విధంగా కాంగ్రెస్ పార్టీ మాటను తప్పొద్దని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారపల్లి రాంచంద్రారెడ్డి సూచించారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో గురు వారం మాట్లాడారు. రైతులు పండించిన సన్న, దొడ్డు, మధ్య రకం అనే తేడా లేకుండా వరి ధాన్యా నికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సన్న రకానికి బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. సన్నరకం పండిం చాలని పేర్కొనడం సరికాదని, ఆ ధాన్యం వాతావ రణాన్ని తట్టుకోలేదన్నారు. ఒకవేళ పండించినా ఆ వరికి అనేక రకాల వ్యాధులు వస్తాయని పేర్కొ న్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.500 బోనస్ మందు లకే సరిపోదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. పదేళ్లల్లో కేసీఆర్ చేసిన తప్పులను నాలుగు నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి పునరావృతం చేస్తున్నారని ఆరోపించారు.

ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా మధుశ్రీ బాధ్యతల స్వీకరణ

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివ ర్సిటీ మహిళా పీజీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా ఆ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.మధుశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వర్తించిన గణిత విభాగం అసిస్టెం ట్ ప్రొఫెసర్ డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్య నుంచి మధుశ్రీ బాధ్యతలు స్వీకరించారు.

రేపు కన్యకా పరమేశ్వరి శోభాయాత్ర



మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

వరంగల్ చౌరస్తా: వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి సందర్భంగా ఈనెల 18న నిర్వహిం చనున్న శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య రాష్ట్ర సంఘం నాయకులు గందె నవీన్, ఆర్యవైశ్య మిత్ర బృందం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. వరం గల్ పిన్నావారి వీధిలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. శనివారం సాయంత్రం 5గంటలకు వరంగల్ స్టేషన్ రోడ్డు లోని పోచమ్మ దేవాలయం వద్ద ప్రారంభమై చౌరస్తా, జేపీఎన్ రోడ్డు, పిన్నావారి వీధి, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్, బట్టల బజారులోని వాసవి దేవాలయం వరకు శోభాయాత్ర జరుగుతుందని వివరించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచే పల్లి సీతారాం, చొల్లేటి కళావతి, శిరీషా, పరమేశ్వరి, గుండా సంతోష్, పాల మురళి పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడుదాం



వరంగల్ చౌరస్తా: ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఉద్యో గుల హక్కుల కోసం సమన్వయంతో పోరాడు దామని వరంగల్ జిల్లా అధ్యక్షుడు తుమ్మ వీరయ్య అన్నారు. వరంగల్ కాశిబుగ్గ వివేకానంద కళాశాల లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని ప్రయోజనాలను రాబట్టుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశం లో రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారి అవినీతిపై విచారణ జరపాలి



కలెక్టరేట్ ఎదుట వినతి పత్రంతో అజ్మీరా వెంకట్

హన్మకొండ అర్బన్: జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అవినీతి, అక్రమాలపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ, జనగామ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ మూడేళ్ల నుంచి గిరిజన సంక్షేమ శాఖను భ్రష్టు పట్టించారని పేర్కొన్నారు. అక్రమార్జనే ధ్యేయంగా హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న ఒక్కొక్క వార్డె న్లకు రెండు, మూడు హాస్టళ్ల ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ ప్రతినెలా డైట్ బిల్లులో 20 శాతం తీసు కొని అక్రమంగా లక్షలాది రూపాయలు అర్జిస్తున్నా రని తెలిపారు. అలాగే కొం తమంది వార్డెన్లు, ప్రిన్సిపా ళ్లను డీటీడీఓ ఆఫీస్‌లో ఖాళీగా కూర్చోబెట్టి జీతాలు చెల్లిస్తున్నారని, ఈ అంశాలపై సమగ్ర విచార ణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్య క్షులు బానోతు గోవింద్‌నాయక్, గుగులోతు రమే ష్‌నాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

ఉచిత వేసవి శిక్షణకు చేయూత

హసన్‌పర్తి: హసన్‌పర్తిలోని జిల్లా పరిషత్ పాఠశాల లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి బాక్సింగ్ శిక్షణ శిబిరానికి కాయిత నిరంజన్‌రెడ్డి చేయూతనిచ్చారు. ఈమేరకు బాక్సింగ్ పంచింగ్ బ్యాగ్, రెండు జతల పంచింగ్ గ్లోస్‌లు అందించారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

ఖిలా వరంగల్: సనాతన ధర్మం ప్రపంచానికి అం దించిన గొప్ప కానుక యోగా అని, యోగా సాధన తో మానసిక ఒత్తిడి దూరమై సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని యోగా గురువు అశోక్ ఆర్య అన్నారు. వరంగల్ శంభునిపేటలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో బాల సంస్కార్, హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం గురువారం జరిగింది. ముఖ్యఅతిథుగా స్థానిక కార్పొరేటర్లు గుండు చందన, పోశాల పద్మ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యోగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం యోగా గురువు అశోక్ మాట్లాడుతూ యోగా సాధనతో అనేక వ్యాధులు దరిచేరవని వివరించారు. అనంతరం మహిళలతో యోగా, ప్రాణాయామం చేయించారు. కార్యక్రమం లో దేవులపల్లి శ్రీలత, రమాదేవి, సంధ్య, నాగలక్ష్మి, రాధిక, సంధ్య, దేవలత, మహిళలు పాల్గొన్నారు.

‘మారోజు’ సిద్ధాంతంతోనే సమసమాజ స్థాపన



మారోజు వీరన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాలు, ఆయా పార్టీల నాయకులు

హన్మకొండ: మార్క్స్ కోరుకున్న వర్గ నిర్మూలన, అంబేడ్కర్ ఆకాంక్షించిన కుల నిర్మూలనను తన సిద్ధాంతంగా నిర్ణయించుకొని కుల, వర్గ జమిలి పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్న సిద్ధాం తం ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యమవుతుం దని ద్రావిడ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది పూసాల శ్రీకాంతాచారి అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని వివేకానంద పాఠ శాలలో న్యాయవాది బండి మొగిలి అధ్యక్షతన వీరన్న 25వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ముందుగా మారోజు వీరన్న చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాం తాచారి మాట్లాడుతూ 1999, మే 16 బూటకపు ఎన్ కౌంటర్‌లో వీరన్నను కాల్చి చంపారని, అయినా ఆయన సిద్ధాంతం తెలంగాణ సమాజంలో అనేక రూపాల్లో పని చేస్తోందన్నారు. వీరన్న ఏర్పాటు చేసిన తెలంగాణ మహాసభ ద్వారానే మలిదశ తెలంగాణ ఉద్యమం ఆరంభమైందని గుర్తుచేశారు. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో మంది విప్లవకారు లు అసువులు బాస్తున్న స్థితిపై మారోజు వీరన్న లేవనెత్తిన కుల, వర్గ జమిలి పోరాట సిద్ధాంతం విప్లవ పార్టీల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా చర్చకు వచ్చిందని వివరించారు. కార్యక్రమంలో ఆల్ ఇం డియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, అసి స్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొంగ వీరస్వామి, ఎం సీపీఐ నాయకులు గోనె కుమారస్వామి, మాస్ సావిత్రి, ఆయా సంఘాల నాయకులు మోర్తాల చం దర్‌రావు, నిధి, కూనూరు రంజిత్ గౌడ్, రమేష్, మహేందర్, రాజమౌళి, ప్రసాద్, వేణుచారి, రామా రావు, ధనలక్ష్మి, మంజుల పాల్గొన్నారు.

‘హరితహారం’ చెట్లు అగ్నికి ఆహుతి

సంగెం : వేసవి కాలం వచ్చిందంటే చాలు.. హరితహారం చెట్లకు ముప్పు తప్పడం లేదు. నానాటికీ తరిగిపోతున్న వన సంపదను పెంచి వానలు కురిసేలా లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నాడు పెంచిన పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి అవుతున్న దుస్థితి కనపడుతోంది. మండలంలో ఆర్ అం డ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలు భారీగా పెరిగాయి. కొన్ని చోట్ల విద్యుత్ తీగలు తగులుతుండడంతో ఆ శాఖ అధికారు లు, సిబ్బంది వాటిని నరికి వేస్తుండడంతో అవి మోడువారి పోతున్నాయి. మం డలంలోని కుంటపల్లి, సంగెం, తిమ్మాపూర్, పల్లారుగూడ, నల్లబెల్లి, మొం డ్రాయి, గవిచర్ల, తీగరాజుపల్లి, కాట్రపల్లి, ఆశాలపల్లి తదితర గ్రామాల్లో కొం దరు రైతులు పంట పొలాల్లోని మొక్కజొన్న, వరి కొయ్యల వ్యర్థాలకు నిప్పు పెడుతుండగా మంటలు గాలివాటానికి పక్కనే ఉన్న హరితహారం చెట్లకు అం టుకుని కాలిబుడిద అవుతున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి రైతులకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

బ్రహ్మోత్సవాలకు తరలిరావాలి



వేణుగోపాలస్వామి ఆలయం

ఆత్మకూరు : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం నుంచి శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి అధ్య యన బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు ఆరుట్ల మాధవమూర్తి తెలిపారు. బ్రహ్మో త్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈనెల 23వ తేదీ వరకు ఉత్స వాలు జరుగనున్నట్లు తెలిపారు. శనివారం సాయం త్రం తొళ్లక్కంతో అధ్యయన బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని, 19న ప్రాబోధకి, ప్రబంధ సేవాకాలం, 20న ధ్వజారోహణం(గరుడముద్ద లు), 21న ఉదయం హోమం, సాయంత్రం శ్రీవారి కల్యాణ మహోత్సవం, 22న పూర్ణాహుతి, 23న వ్యాసపౌర్ణమి, బండ్లు తిరిగే జాతర జరుగనుందని ఆయన వివరించారు.

శ్రమదానానికి యువకులు ముందుకురావాలి



చెట్టుకొమ్మలను తొలగిస్తున్న యూత్ సభ్యులు

శాయంపేట : మండలంలోని స్వచ్ఛంద సంస్థ, ఇతర యువకులు శ్రమదానం చేసి గ్రామాలను సుందరీకరంగా తీర్చిదిద్దుకోవాలని పత్తిపాక అంబే డ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొంగర విజయ్‌ప్రకాశ్ సూచించారు. గురువారం పత్తిపాక లో ఆ సంఘం ఆధ్వర్యంలో యూత్ సభ్యులు శ్రమ దానం చేశారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉం చుకుని ఈదురుగాలులకు విద్యుత్ అంతరాయం వాటిల్లకుండా చెట్లకొమ్మలను తొలగించారు. విజయ్‌ప్రకాశ్ మాట్లాడుతూ.. విద్యుత్ తీగల కింద ఉన్న చెట్టుకొమ్మలను తొలగించామని, సామాజిక స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు రఘుపతి, ప్రమోద్, మనోహ ర్, అంబేడ్కర్, కన్నా, చింటూ పాల్గొన్నారు.

యూనిఫాం సకాలంలో అందించాలి



యూనిఫాం క్లాత్‌ను అందజేస్తున్న అధికారులు

దామెర : మండలంలోని వివిధ పాఠశాలల విద్యా ర్థులకు సంబంధించిన స్కూల్ యూనిఫాంక్లాత్‌ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల సమాఖ్యకు గురువారం అప్పగించారు. ఈ సంద ర్భంగా ఐకేపీ ఏపీఎం ఝాన్సీ మాట్లాడుతూ.. యూనిఫాంలను విద్యార్థుల కొలతల ప్రకారం కుట్టించి సకాలంలో అందించాలని అన్నారు. ఎం ఐఎస్ కోఆర్డినేటర్ సంధ్య, ఈఆర్సీ మాధవి, ఐకేపీ సీసీ నగేష్, అకౌంటెంట్ సుకినె రాజేశ్వరితో పాటు తదితరులు ఉన్నారు.

రైతులు రహదారిపై ధాన్యం ఆరబెట్టొద్దు



రైతులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్

దామెర : వాహనాల రవాణా జరిగే రహదారులపై ధాన్యం, మొక్కజొన్నలను ఆరబెట్టొద్దని ఎస్సై కొం క అశోక్ రైతులకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల రహదారులపై ఆరబెట్టిన మొక్క జొన్నల కుప్పలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రహదారిపై పంటలను ఆర బెట్టడం వలన రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో ల్యాదెళ్ల సమీపంలో జరిగిన ప్రమాదం గురించి వివ రించి రైతులకు అవగాహన కల్పించారు. రహదారు లపై కాకుండా ఖాళీ ప్రదేశాల్లో ఆరబెట్టుకోవాలని సూచించారు. లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తా మని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది, రైతు లు తదితరులు ఉన్నారు.

అర్హులనే వీసీలుగా నియమించాలి

హన్మకొండ: అనుభవం, అర్హత, సమర్థత ఉన్న వారిని రాష్ట్రంలోని పది విశ్వవిద్యాలయాలకు ఉప కులపతులుగా నియమించాలని ప్రభుత్వానికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విజ్ఞప్తి చేశారు. మే 21వ తేదీతో ప్రస్తుత ఉపకులప తుల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో కొత్త ఉపకులపతులను నియమించుకోవడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చిన క్రమంలో విధేయులను కాకుండా విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయ గల సామర్థ్యం కలిగిన విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించగల దక్షతగల వారిని నియమించాలని శేషు ఒక ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వం తమ అనుయాయులు, విధేయులను ఉపకులపతులుగా నియమించడంతో విశ్వవిద్యాల యాలు నిర్వీర్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న 312 మందిలో అన్ని అర్హతలు ఉన్న వారినే ఎంపిక చేయాలని ఈ సందర్భంగా కోరారు.

‘సఖి’తోనే మహిళా హక్కుల పరిరక్షణ



కాజీపేటలో మాట్లాడుతున్న వినీల

కాజీపేట: మహిళలు, బాలికలకు రక్షణ కల్పించడం తో పాటు వారి హక్కులను కాపాడటం కోసం సఖి వన్ స్టాప్ కేంద్రం అంకితభావంతో పని చేస్తోందని కేస్ వర్కర్ వి.వినీల అన్నారు. కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలు సంయుక్తంగా మహిళా అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై కుటుంబ సభ్యులతో పాటు బయటి వ్యక్తులు చేసే అన్ని రకాల వేధింపుల నివారణకు సఖి కేంద్రం కృషి చేస్తోందని వివరించారు. బాధిత మహిళలు, బాలిక లు టోల్‌ఫ్రీ నంబర్ 181, 0870 – 2452112 నం బర్లకు ఫోన్ చేసి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో సరితతో పాటు మహి ళలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పండ్ల పంపిణీ

పరకాల : నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయం సాధిస్తారని ధీమా తో మండలంలోని మల్లక్‌పేట శివారులోని శ్రీభ క్తాంజనేయస్వామి దేవస్థానంలో భక్తులకు ప్రవీణ్‌కుమార్ అభిమానులు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు.